
# సిఎంఆర్ఎఫ్‌తో పేదల వైద్యానికి భరోసా

## ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి**

**ద్వాక్రాగ్రూప్ క్రింద 82 వేల రూపాయల చెక్కు అందజేత**

**మెదక్ పట్టణంలో చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఎస్సి కార్పోరేషన్ క్రింద మహిళా లబ్ధిదారులకు కుట్టుమిషన్ల అందజేత**

**ప్రజాశ్రేయస్సు కొరకు నిరంతరం మీతో ఉంటా**

**మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**మెదక్ టౌన్ ఏప్రిల్ 19 (సిరి న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సిఎంఆర్ఎఫ్ పథకంతో పేదోళ్ళుధైర్యంగా వైద్యం చేయించుంటున్నారని, వారి వైద్యానికి భరోసా ఏర్పడిందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ పట్టణంకు చెందిన ఇరవై మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కొరకు నిరంతరం ప్రజలతో ఉంటానన్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టినసన్నబియ్యం పథకంపేదోళ్ళు కడుపునిండ అన్నంతినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీధృడనిర్ణయం తీసుకుందనిఆయన గుర్తుచేశారు. అనంతరం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సి కార్పోరేషన్ క్రింద కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళా లబ్ధిదారులకు సర్టిఫికేట్ లతో పాటు కుట్టుమిషన్ లను అందజేశారు. మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తా తో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ లో ద్వాక్ర గ్రూప్ క్రింద ఇటీవల మ్యాకల సరోజన మృతి చెందగా వారి భర్త. మ్యాకల రవీందర్ కు 82 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు బొజ్జ పవన్,అరునార్తి వెంకటరమణ, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, రాగి అశోక్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి, గాడి రమేశ్, యం.డి. సూపి, ప్రభాకర్, ప్రవీణ్, మహిపాల్, రాజలింగం, భరత్ గౌడ్, ఉమర్ లతో పాటు పాల్గొన్నారు.

# 8మంది పేకాటరాయుళ్ల అరెస్టు

## కూచారం - జీడిపల్లి వింటర్ గ్రీన్ ఫామ్ హౌస్‌లో పోలీస్‌ల దాడులు..

### మూడు కార్లు, 8 సెల్ ఫోన్లు, రూ. 11.500 సీజ్

**మనోహరాబాద్, ఏప్రిల్ 19 సిరి న్యూస్.**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం – జీడిపల్లి గ్రామాల మధ్యలో ఉన్న వింటర్ గ్రీన్ ఫామ్ హౌస్ లో శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న వాహనాలను, సెల్ ఫోన్లను, నగదును సీజ్ చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఉన్నాయి. నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ సిఐ రంగాకష్ణ ఆధ్వర్యంలో ఈ ఫామ్ హౌస్ లో దాడులు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని ప్యాక్ పత్తాలను, మూడు కార్లు, 8 సెల్ ఫోన్లు, రూ. 11,500 నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న ఈ కూచరం, జీడిపల్లి ప్రాంతాలలో వెలసిన ఫామ్ హౌజ్‌ను నగరానికి



చెందిన కొంతమంది ఉద్యోగులు, ఇతరులు శనివారం, ఆదివారం సెలవులు ఉండడంతో వాటిని బుక్ చేసుకుని తాగుడుతో పాటు జల్సాలు = చేస్తుంటారు. ఈ ప్రాంతాలలో పుట్టగొడుగుల్లా వెలసిన ఫామ్ హౌస్ లలో జల్సా కార్యక్రమాలను నిర్వహించుకుంటారు. రాత్రి వేళలో సైతం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పోలీసులు రాత్రి వేళల్లో ఈ ఫామ్ హౌస్ లపై దృష్టి సారించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చేగుంట,ఏప్రిల్ 19 సిరి న్యూస్:**



దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల ఉపాధ్యక్షులు వినోద్,మండల కోఆర్డినేటర్ జుకంటి రాజగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో మాజీ టెలికామ్ బోర్డు మెంబెర్ అంచురి రాజేష్, , పట్టణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, మండల బిసి సెల్ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు యాదగిరి యాదవ్, సంపత్ రెడ్డి, బాచి పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**చేగుంట ఏప్రిల్ 19 సిరి న్యూస్**



దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ దగ్గరికి వచ్చి అనంతరం అక్కడనుండి ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు,=. కార్యకర్తలు, నాయకులు, జై కాంగ్రెస్, జై చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జై శ్రీనన్న, నినాదాలు చేస్తూ వెళ్లారు, గాంధీ చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానం చేశారు. గాంధీ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.

## నేడు భూభారతి పై అవగాహన సదస్సు

**కొల్చారం ఏప్రిల్ 19 సిరి న్యూస్**

మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం నాడు భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరుకానున్నారని శనివారం నాడు తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు మండల పరిధిలోని తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

## ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

**మెదక్, ఏప్రిల్ 19 సిరి న్యూస్:**

ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ హైమావతి అన్నారు. ఇవాళ మెదక్ మండలం శివాయపల్లి అంగన్వాడీ సెంటర్స్‌లో పోషణ పక్వాడ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ హైమావతి మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్స్ అందించే ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందన్నారు. 3 సం నుండి 6 సం వరకు పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ ద్వారా ఆహారం, గుడ్లు అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలని ఆమె సూచించారు.